ప్రజాశక్తి

ఆదివారం 12 మార్చి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పంచాయతీలకు షాక్!

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గ్రామ పంచాయతీల పరిధిలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలని గుంటూరు, పల్నాడు జిల్లాల పంచాయతీ అధికారులు జిల్లాలోని పంచాయతీల కార్యదర్శులకు శనివారం ఆదేశాలిచ్చారు. రెండు జిల్లాల పంచాయతీ అధికారులు (డీపీవో)లు ఆర్.కేశవరెడ్డి (గుంటూరు) ఎం.వి.భాస్కర్‌రెడ్డి (పల్నాడు) వేర్వేరుగా సర్క్యులర్ జారీ చేశారు. శుక్రవారం వరకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను శనివారం మధ్యాహ్నం మూడు గంటల్లోగా సిఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లించాలని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, విస్తరణ అధికారులకు ఉత్తర్వులు ఇచ్చారు. శనివారం ఉదయం ఉత్తర్వులు ఇచ్చి మధ్యాహ్నం మూడు గంటలలోగా చెల్లించాలని సూచించారు. రెండో శనివారం శెలవు రోజైనా సిఎఫ్ఎంఎస్ గుగూల్ షీట్‌లో అప్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. పంచాతీరాజ్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు తీసుకోవాలని, సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయని పంచాయతీ కార్యదర్శుల వివరాలను రాష్ట్ర కమిషనర్ కార్యాలయానికి పంపాలని కూడా జిల్లాల అధికారులకు ఉత్తర్వులు అందాయి. దీంతో ఆఘమేఘాల మీద పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వచ్చి బిల్లులు చెల్లిస్తున్నారు. అయితే చాలా మంది వేర్వేరు సమస్యలతో అప్‌లోడ్ చేయలేకపోయాయరని తెలిసింది.



అర్జంటు

జిల్లా గ్రామ పంచాయితీ అధికారి వారి కార్యాలయము, పల్నాడు

సర్క్యులర్

ఆర్.ఓ.సి.నెం.338/2003 P2 తేది: 10.03.2023

విషయము:- కరంటు బకాయిలు – గ్రామ పంచాయితీల నందు చెల్లించ వలసిన కరంటు బకాయిలు తేది:10.03.2023 న CFMS నందు అప్ లోడ్ చేయవలసినదిగా ఆదేశములు జారీ చేయుట – గురించి.

సూచిక:- శ్రీయుత కమీషనర్ (PR & RD) ఏ.పి. తాడేపల్లి వారి టలికాన్ఫరెన్స్ లోని ఆదేశములు.

...

పై సూచిక నందు తేది: 10.03.2023 న ఉదయం గం.10.00 లకు జరిగిన టలికాన్ఫరెన్స్ నందు గ్రామ పంచాయితీల నందు పెండింగ్ లో వున్న కరంటు బకాయిలు మొత్తము CFMS నందు అప్ లోడ్ చేయించి గూగుల్ షీట్ నందు ఈ రోజు సాయంత్రం గం.3.00 లోగా పంపించ వలసినదిగా శ్రీయుత కమీషనర్ గారు ఆదేశములు జారీ చేసియున్నారు.

కావున, జిల్లా లోని అందరు విస్తరణాధికారులు (PR & RD) కు తెలియ చేయునది ఏమనగా, మీ మండల పరిధి లోని గ్రామ పంచాయితీల నందు ది. 09.03.2023 వరకు పెండింగ్ లో వున్న కరంటు బకాయిలు మొత్తములను CFMS నందు DDO కార్యదర్శులచే అప్ లోడ్ చేయించి ఈ కార్యాలయమునకు సమర్పించ వలసినదిగా అందరు విస్తరణాధికారి (PR & RD) లను ఆదేశించడ మైనది. సదరు CFMS నందు అప్ లోడ్ చేయించని విస్తరణాధికార్ల పేర్లు శ్రీయుత కమీషనర్ (PR & RD) ఏ.పి. తాడేపల్లి వారికి పంపబడునని తెలియ చేయడ మైనది. దీనిని అతిజరూరుగా భావించ గలరు. CFMS నందు అప్ లోడ్ చేయని పంచాయితీ కార్యదర్శుల వివరములు ఈ కార్యాలయమునకు సమర్పించ వలసినదిగా అందరు విస్తరణాధికారులను ఆదేశించడ మైనది.

జిల్లా గ్రామ పంచాయితీ అధికారి
10/3/23 పల్నాడు

అందరు విస్తరణాధికార్లకు (PR & RD)
అందరు పంచాయితీ కార్యదర్శులకు (విస్తరణాధికారి (PR & RD)ల ద్వారా)
నకలు డివిజనల్ పంచాయితీ అధికారి, నరసరావుపేట
నకలు శ్రీయుత కమీషనర్ (PR & RD) ఏ.పి. తాడేపల్లి వారికి సమాచారము నిమిత్తము సమర్పితము.

పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన సర్క్యులర్

పంచాయతీల సాధారణ నిధుల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించాలని జిల్లా అధికారులు సూచించడంపై సర్పంచ్‌లు మండిపడుతున్నారు. పంచాయతీలకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లింపునకు వత్తిడి చేయడం ఏమిటని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు. కేంద్రం నుంచి త్వరలో రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చిన తరువాత విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని, కానీ స్థానికంగా పన్నుల రూపంలో వచ్చే సొమ్ములను విద్యుత్ బిల్లులు చెల్లిస్తే గ్రామాల్లో కనీస అవసరాలకు నిధులు ఎలా అని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోపిఆర్‌డి మెడపై కత్తిపెట్టి ప్రభుత్వం ఇలా వ్యవహరించడం తగదని సర్పంచ్‌లు వాపోతున్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 5వ

▶ 2లో

పేరుకలపూడిలో పసుపు పంటను నేలలో నుండి వెలికి తీస్తున్న కూలీలు

నష్టాల గడపలో పసుపు రైతు

పంట వెలికితీతకు మొదలైన పనులు - నేల చూపు చూస్తున్న దిగుబడి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వండిన తర్వాత ఆరబెట్టిన పసుపు పంట

ఔషద గుణాలతోపాటు సౌందర్య సాధనాల తయారీలో విరివిగా ఉపయోగించే పసుపు పంట రైతులను మాత్రం నష్టాల గడప దాటనివ్వడం లేదు. డెల్టా ప్రాంతంలో వాణిజ్య పంటగా పేరున్న పసుపు సాగులో గతంలో ఎక్కువగా ఉండేది. అయితే నష్టాల ధాటికి తట్టుకోలేక రైతు క్రమంగా దీనినుండి వైదొలగుతున్నారు. అయినా కొంతమంది మాత్రం అనాది నుండి వస్తున్న సాగును వదల్లేక తమ శ్రమకు తగ్గ ఫలం రాకపోతుందా? అని ఆశగా సాగు చేస్తున్నారు.

నెలల తరబడి ఎన్నో కష్టనష్టాలకోర్చి రైతులు సాగు చేసిన పసుపు పంట ఇప్పుడిప్పుడే చేతికొస్తోంది. ప్రతి ఏడాది మాదిరే ఈ ఏడాదీ దిగుబడి నష్టాలను మిగిల్చుతుందేమోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దుగ్గిరాల మండలంలో 24 వేల ఎకరాల సాగుభూమి ఉండగా ఇందులో మెట్ట రెండు వేల ఎకరాలుంటుంది. ఇందులో 700 ఎకరాల్లో ఈ ఏడాది

▶ 2లో

వైసిపిలో ముందస్తు కసరత్తు వీక్షణం పేజీ 8

15న యానిమేటర్ల ఆందోళన పేజీ 5

శ్రద్ధాంజలి

మంచికి మారుపేరుగా, ఆప్యాయతానురాగాలతో మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ... అశ్రునయనాలతో...

భార్య : మాధవి లక్ష్మీ
కుమారుడు : చరణ్‌కుమార్
కుమార్తె - అల్లుడు
ఉద్దంటి శ్రీలేఖ - భవానీ శివశంకర్ ప్రసాద్
అన్న - వదిన
జంజనం రవీంద్రనాథ్ - విజయలక్ష్మి
కుమారుడు-కోడలు
జంజనం చైతన్యబాబు - లహరి
కుమార్తె - అల్లుడు
కాజా స్రవంతి - దిలీప్
అక్క - బావ
దామర్ల పద్మావతి - వెంకట నారాయణ
మరియు బంధుమిత్రులు

శ్రీ జంజనం చంద్రమోహన్
జననం : 10-10-1970 మరణం : 02-03-2023

ది.12-03-2023 ఆదివారం తాడేపల్లి అలహాబాద్ బ్యాంకు ప్రక్కన మా స్వగృహమునందు దివ్యసంస్మరణ



అశ్రుతాంజలి

స్నేహశీలి, మృధుస్వభావి, నిగర్వి, అందరితో నవ్వుతూ... కలుపుగోలుగా మాట్లాడే మంచిమిత్రులు కీ॥శే॥ జంజనం చంద్రమోహన్ అకాల మరణం బాధాకరం. శోకసంద్రంలో వున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ... అశృతాంజలి ఘటిస్తున్నాం...

శ్రీ జంజనం చంద్రమోహన్
జననం : 10-10-1970 మరణం : 02-03-2023

కొండా హోటల్ - జంజనం కాంప్లెక్స్, తాడేపల్లి
శ్రీ సాయి హెయిర్ స్టైల్స్ - తాడేపల్లి శ్రీనివాసరావు
వేముల వెంకటేశ్వరరావు - విశ్రాంత పోస్టల్ ఉద్యోగి, తాడేపల్లి
వేముల సులోచన రాణి - తాడేపల్లి
అద్దంకి మురళీ - ఉండవల్లి
మేకా అమరారెడ్డి - తాడేపల్లి
సింకా గంగాధరరావు - మాజీ కౌన్సిలర్, తాడేపల్లి
మునగాల వీరయ్య - తాడేపల్లి.
తోట సాంబశివరావు - ఉండవల్లి
తమ్మా శివనాగిరెడ్డి - తాడేపల్లి
వి.అర్జునరావు - తాడేపల్లి
గాదె సుబ్బారెడ్డి - సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి తాడేపల్లి.

మాట్లాడుతున్న రంగనాయకి

హిందూ ఫార్మసీలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కళాశాల పాలక మండలి ఛైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి శారదానికేతన్ ఓరియంటల్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రంగనాయకి, టిజెపిఎస్ కాలేజి పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాధాబాయి, బోటనీ శాఖ పూర్వ హెచ్ఒడి డాక్టర్ డి.సోమేశ్వరి పాల్గొని ప్రసంగించారు. రంగనాయకి మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో ఓర్పు, నేర్పు అలవర్చుకొని సాంకేతిక విద్యతో విజయం సాధించాలన్నారు. రాధాబాయి మాట్లాడుతూ మహిళలు పట్టుదలతో ఉన్న విద్యను అభ్యసించాలన్నారు. డాక్టర్ సోమేశ్వరి, మహిళా సాధికారిత సెల్ కోఆర్డినేటర్, ఫార్మాస్యూటికల్స్ హెచ్ఒడి డాక్టర్ ఎ.సీతాదేవి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. డాక్టర్ ఎస్.మధ ుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న వైద్యులు

రమేష్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-గుంటూరు

మెదడుకు రక్తాన్ని సరఫరా చేసేల ధమనిలో 90 శాతానికి పైగా పూడిపోయిన మహిళకు గుంటూరు రమేష్ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. సాధారణంగా గుండెకి వెళ్లే రక్తనాళాలకు, పొట్ట, కాళ్ళు, చేతులలో ఉన్న రక్త నాళాలకు బైపాస్ సర్జరీ నిర్వహిస్తారని, కానీ అత్యంత క్లిష్టమైన మెదడుకు వెళ్లే రక్తనాళాలకు బైపాస్ సర్జరీ నిర్వహించడం చాలా అరుదుగా జరుగుతుందని వైద్యులు తెలిపారు. శనివారం హాస్పిటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు శస్త్ర చికిత్స వివరాలు వెల్లడించారు. గుంటూరుకు చెందిన వాసిరెడ్డి సుజాత అనే 69 ఏళ్ల మహిళ, ఒక శుభకార్యానికి హాజరై, భోజనం తర్వాత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఉండగా అకస్మాత్తుగా కుర్చీలో నుంచి కింద పడిపోయి స్పృహ కోల్పోయారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను గుంటూరులోని రమేష్ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. మెదడుకు వెళ్లే రక్తనాళాల (కెరొటిడ్ ఆర్టరీ) పరీక్షలైన కెరొటిడ్ డాప్లర్, ఎం.ఆర్.ఐ.బ్రెయిన్ యాంజియో, సిటీ బ్రెయిన్ అండ్ నెక్ యాంజియో నిర్వహించగా ఎడమవైపు ఉండే మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే ధమనిలో 90శాతంపైగ పూడిపోయిందని గుర్తించారు. సాధారణంగా ఇటువంటి కేసుల్లో క్యాతల్యాబ్‌లో యాంజియో ప్లాస్టీ ద్వారా చికిత్స చేస్తారని, కానీ ఆమె మెదడుకు రక్తాన్ని తీసుకెళ్లే ధమనిలో పూర్తిగా కాల్షియం పేరుకుపోయి ఉందని పేర్కొన్నారు. దీంతో సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ హరిత, డాక్టర్ రామారావు, సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ జయరాం పాయ్, చీఫ్ న్యూరాలజిస్ట్ మేజర్ జనరల్ రిటైర్డ్ డాక్టర్ కుమార వేల్ మత్తు వైద్య నిపుణులు డాక్టర్ బికాస్ సాహూతో కూడిన వైద్య బృందం ఏకైక ప్రత్యామ్నాయంగా కెరోటిడ్ బైపాస్ గ్రాఫ్టింగ్ శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించారు. చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణలో ఖచ్చితమైన సమాచారాన్ని అందించే 3 టెస్లా ఎంఆర్ఐ 128 స్లైస్ సిటీ స్కానర్ కలిగి ఉండటం, నిష్ణాతులైన వైద్య బృందం అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో శస్త్ర చికిత్స వైద్య బృందంతోపాటు, డాక్టర్ మమత రాయపాటి, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.

పేరుకలపూడిలో పసుపు దున్నుతున్న కూలీలు

పేరుకలపూడిలో దుంప కొమ్ములను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

నష్టాల గడపలో పసుపు రైతు

(మొదటి పేజీ తరువాయి)

పసుపు సాగైంది. ఈ పొలాల్లో పసుపు పంటను వెలికి తీసేందుకు దున్నడాన్ని మొదలుపెట్టగా దిగుబడి నేల చూపు చూస్తోంది.

డెల్టా ప్రాంతంలోని పలు గ్రామాల్లో సాగవుతున్న పసుపు పంట ఇప్పుడిప్పుడే రైతు చేతికొస్తోంది. కొద్ది రోజులుగా పొలాలను దున్నించి పంటను వెలికి తీస్తున్నారు. 9 నెలలపాటు సాగుకాలం పట్టే పసుపు సాగు అత్యంత కష్టమైన, ఖర్చుతో కూడుకున్నది. విత్తనం కొనుగోలు నుండి పంట చేతికి వచ్చే వరకు అన్ని దశలో తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. విత్తనం ఖర్చు, పొలాన్ని దున్ని సాగుకు సిద్ధం చేయడం, విత్తనం నాటడం, నీటి తడులు, ఎరువులు, పురుగు మందులు వేయడం, పంట చేతికి వచ్చాక గ్రేడింగ్, ఆరబెట్టడం, శుద్ధి చేయటం అన్ని దశలూ ఖర్చుతో కూడుకున్నవి. ఒక ఎకరం సాగుకు రూ.90 వేల వరకూ ఖర్చవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. కౌలురైతులైతే ఎకరం కౌలు రూ.50 వేలు చెల్లించాలి.

ఎకరా దిగుబడి సగటున 15 క్వింటాళ్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సగటు ధర క్వింటాళ్‌కు రూ.4800 ఉంది. అంటే రూ.72 వేల వరకూ పంట దిగుబడి రావొచ్చు. ఈ లెక్కన సొంత పొలం ఉన్న రైతుకు రూ.20 వేల వరకు, కౌలురైతుకు రూ.70 వేల వరకూ నష్టాలు తప్పేటట్లు లేవు. పంట అన్ని దశలనూ పూర్తి చేసుకుని మార్కెంట్‌కు పూర్తిస్థాయిలో వెళ్లడానికి మరో నెల వరకూ పడుతుంది.

అప్పటికి ఈ ధరలు మరింత తగ్గుతాయనేది గతానుభవాల ఆధారంగా తెలుస్తోంది. ఇది రైతులను మరింత కుంగదీస్తుంది. ఈ నేపథ్యంలో క్వింటాళ్‌కు కనీసం రూ.10 వేలు ధర ఉండాలని మోరంపూడికి చెందిన కౌలురైతు ప్రదీప్‌కుమార్ అంటున్నారు. ఎరువులు, పురుగు మందుల ధరలు పెరిగాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా దిగుబడి అన్ని పొలాల్లోనూ ఒకే విధంగా లేదు. కొన్ని పొలాల్లో పంట బాగానే ఉన్నా ఇంకొన్ని పొలాల్లో ఒకమాదిరిగా, మరికొన్ని పొలాల్లో భూమి పుచ్చుబారిన పడి పంట దిగుబడి బాగా దెబ్బతింది. ఈ లెక్కన ఎకరాకు 20 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చే పొలాలు, ఐదారు క్వింటాళ్లతో సరిపెట్టుకోవాల్సిన పొలాలూ ఉన్నాయి.

పంచాయతీలకు 'షాక్'!

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక సంఘం నిధులు ఇంత వరకు విడుదల చేయలేదని సర్పంచ్‌లు చెబుతున్నారు. ప్రభుత్వం వివిధ పద్దుల కింద రావాల్సిన నిధులు సకాలంలో ఇవ్వకుండా ప్రజల నుంచి స్థానికంగా వసూలు చేస్తున్న వివిధ రుసుముల రూపంలో వచ్చే సొమ్ముతో విద్యుత్ బిల్లులు చెల్లించాలని హుకుం జారీ చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ తీరు సరికాదు : పాపారావు

పంచాయతీల సాధారణ నిధులను విద్యుత్ బిల్లులకు కేటాయించి వెంటనే చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారులు సర్క్యులర్ ఇవ్వడం దారుణమని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, పంచాయతీ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, సంఘం జిల్లా అధ్యక్షులు ముప్పాళ్ల మనోహర్ అన్నారు.

గుంటూరులోని సంఘ కార్యాలయంలో శనివారం సాయంత్రం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గ్రామాలల్లో పారిశుధ్యం నిర్వహణకే నిధులు లేవన్నారు. వచ్చే నెలలో 15వ నిధులు రావాల్సి ఉందని వీటి ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లతో ప్రమేయం లేకుండా, గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా నేరుగా విద్యుత్ బిల్లులకు నిధులు సిఎఫ్ఎంఎస్‌లో జమ చేయాలని కమిషనర్ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, జిల్లా అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని అన్నారు. ఇది సర్పంచ్‌లను అవమాన పర్చడమేనన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-తాడికొండ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఏఐటియుసి జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు అన్నారు. తాడికొండ మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం తాడికొండ ఏరియా ఏఐటియుసి మహాసభ నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్ నుండి యార్డు వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో ఉద్యోగాలు భర్తీ చేయడం తగదన్నారు పర్మినెంట్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నాయని విమర్శించారు. స్వతంత్ర పోరాటంలో ఏఐటియుసి పాత్ర కీలకమని గుర్తు చేశారు. కార్మిక సంఘాల ఐక్యతకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు కార్మికులకు పిఎఫ్ ఇన్సూరెన్స్,ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాజధాని ప్రాంత కార్యదర్శి జీవి రాజు, ఏరియా అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాల శివశంకర్ రావు, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, నాయకులు జి.సత్యానందం, చింతల భాస్కరరావు వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ఖమ్మంపాడు దేవుని దయచ, హమాలీల నాయకులు కె. సాంబయ్య, ఆర్.శ్రీనివాసరావు ,బి. కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

విశ్వకవి భావుకతకు దర్పణం 'శ్యామ' కవితా సంపుటి

ప్రజాశక్తి-గుంటూరు

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ భావుకతకు 'శ్యామ' కవితా సంపుటి ఆయనలోని కవిహృదయం నీరాజనాలనర్పిస్తుందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్, అన్నమయ్య గ్రంథాలయ ప్రాంగణం, ధార్మిక విజ్ఞాన పరిషత్ హాల్లో రవీంద్రనాథ్ ఠాగూర్ విరచిత 'శ్యామ' ఆంగ్ల కవితా సంపుటిని అదే పేరుతో జయ చాముండేశ్వరి పబ్లికేషన్స్ సౌజన్యంతో తెలుగులో ప్రముఖ అనువాదకులు కందిమళ్ల శివప్రసాద్ తీర్చిదిద్దిన శ్యామ గ్రంథాన్ని పాపినేని శివశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకవి సాహిత్యం అత్యంత విశిష్టతతో కూడిన ఉత్కృష్టంగా ఉంటుందన్నారు. ఆయన సాహిత్యాన్ని ఆకళింపు చేసుకోవడం కష్టమైనా, అనువాద రచయితగా శివప్రసాద్ ఆ పరంగా గొప్ప విజయం సాధించాడన్నారు. డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వ ర్లు, డాక్టర్ రావి రంగారావు, ప్రజాసాహితి దివికుమార్‌లు మాట్లాడుతూ ప్రేమతత్వాన్ని భిన్న కోణాలలో సజించటం విశ్వకవిలోని కవి తాత్మకతకు నిదర్శనమని కొనియాడారు.సభకు కాట్రగడ్డ దయానంద్ అధ్యక్షత వహించారు. శ్రీరామకవచం సాగర్, రావెల సాంబశివరావు, చెరుకూరి సత్యనారాయణ, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కేజీ శంకర్‌పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పాపినేని శివశంకర్‌తదితరులు

రహదారి పక్కన మృతదేహం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని 16వ నెంబర్ జాతీయ రహదారి పక్కన శనివారం గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.చిలకలూరిపేట నుండి గుంటూరు వెళ్ళే మార్గంలో నక్క వాగు సమీపంలో సుమారు 35 ఏళ్ల వయసు గల పురుషుని మృతదేహంగా గుర్తించారు. నాలుగు రోజుల కిందటే మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

ఆకట్టుకున్న ఆక్స్‌ఫర్డ్స్ సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక బృందావన్ గార్డెన్స్ ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూలులో శనివారం సైన్సు ఎక్స్‌పో -2023ను నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలకు చెందిన వివిధ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు సైన్సు ఎక్స్‌పోను వీక్షించారు.విద్యార్థులు వివిధ అంశాలపై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈప్రదర్శనలు సహ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు భారత దేశ సరిహద్దులు, భౌగోళిక అంశాలపై విద్యార్థులు పలు ప్రాజెక్టులు రూపొందించారు. వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని పలు రూపాల్లో ఆవిష్కరించారు. ఆక్స్‌ఫర్డు విద్యా సంస్థల చైర్మన్ ఫ్రాన్సిస్‌రెడ్డి, డైరక్టర్లు విజయభాస్కరరెడ్డి, జోసఫ్, ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి

ప్రజాశక్తి - అమరావతి: బాలికపై దుండగుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన మండలంలోని నెమలి కల్లులో శని వారం వెలుగు చూసింది. పోలీసుల వివ రాల ప్రకారం.. నెమలికల్లు గ్రామంలోని ఓ ప్రాంతానికి చెందిన బాలికపై తల్లి దండ్రులు ఇంట్లో లేని సమయంలో అదే గ్రామానికి చెందిన బుల్లా హజరత్ మస్తాన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇది తెలిపిన బాధితురాలి తల్లిదండ్రులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో గ్రామాన్ని డీఎస్పీ ఆదినారాయణ, సిఐ వీరాస్వామి, ఎస్ఐ కోటేశ్వరరావు సందర్శిం చారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండల పరిధిలోని 75 తాళ్లూరుకు చెందిన తురిమెళ్ళ మరియదాసు శనివారం మృతి చెందగా ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఫోన్ ద్వారా పరామర్శించారు. మరియదాసు మృతదేహాన్ని పలువురు టిడిపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి రూ.5 వేలను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్, బి.రాంగోపాలరావు, వి.సురేష్, జి.కోటేశ్వరరావు, షేక్ నాగుల జానీ, జంగాల వరప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

సత్తెనపల్లి పట్టణానికి చెందిన తుమ్మలచెరువు చంద్రిక తండ్రి శ్రీనివాసరావు కు చెందిన ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు పోయినవి. 2015-2016 సంవత్సరం లో చదివిన పదోతరగతి మార్కుల లిస్ట్ ట్రాన్ఫర్ సర్టిఫికెట్, మరియు ఇంటర్మీడియట్ మార్కుల లిస్ట్ ట్రాన్ఫర్ సర్టిఫికెట్లు పోయినవి. మార్చి 5 తేదీన కంటెపూడి నుండి సత్తెనపల్లి ఆర్టీసీ బస్సులో వస్తుండగా మార్గమధ్యంలో సర్టిఫికెట్లు పోయినవి. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
తుమ్మలచెరువు చంద్రిక
తండ్రి శ్రీనివాసరావు
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.
సెల్ నెంబర్ 9908163195

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: TENALI
O.S. NO. 1017/2022

Between :
Vintha Udaya Bhaskara Reddy .... Plaintiff
and
Boddapati Vasantha Kumari & 3 others .... Defendants

NOTICE

To:
D1 : Boddapati Vasantha Kumari, W/o. Late Sambasiva Nagi Reddy, R/o. H.No. 4-111A, Thumuluru (V), Kollipara (M), Guntur District, Tenali JCJC
D2 : Boddapati Vineela, W/o. Late Gnana Ram Mohan Reddy,
D4 : Boddapati Mani Ramyasri, D/o. Late Gnana Ram Mohan Reddy,
D2 and D4 are R/o. Bhavyas Anandam, Opp: Kamma Sangam, B Block - 101, Nizampet Road, Hyderabad, Telangana State - 500 090, Hyderabad JCJC.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పై శ్రీకోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 14-03-2023కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫున న్యాయవాది ద్వారాగాని పై కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పై దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది: 14-03-2023
తెనాలి
తేది:11-03-2023

దిండు శ్రీనివాస్, బి.కాం., బి.ఎల్.,
వాది తరఫు న్యాయవాది, తెనాలి.
సెల్ : 98492 29704.

'లోకేష్ ఓటమికి గంజి అవినీతే కారణం'

ప్రజాశక్తి- మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరిలో 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారణం గంజి చిరంజీవి అవినీతే కారణమని టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య ఆరోపించారు. శనివారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల సీటును ఓసీలుగా మార్చింది జగనేనని విమర్శించారు. చంద్రబాబు నాయుడు చేనేతకు అనేక పథకాల పెట్టి ఉపాధి కల్పించారని అన్నారు. 2014 నుండి గంజి చిరంజీవికి టిడిపిలో అధికారం ఇస్తే అవినీతికి పాల్పడ్డారని అన్నారు. పార్టీ పదవులను కూడా డబ్బులకు అమ్ముకున్నారని విమర్శించారు. చిరంజీవి చేసిన అవినీతి వల్లే లోకేష్ ఓటమిపాలయ్యాడని అన్నారు. టిడిపి నాయకులు జి ధనుంజయరావు, టి జానకి దేవి, టి బాపనయ్య పాల్గొన్నారు.

మహారాజ శ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు.. నరసరావుపేట.
I.P. NO 12/2023.

Between:
వడ్లమూడి సాంబ్రాజ్యం -వురఫ్-సామ్రాజ్యమ్మ ....పిటీషనర్.

V/S

1) ఉయ్యాల శ్రీనివాసరావు.
2) ఉసర్తి యలమంద. ...రెస్పాండెంట్స్.

పై పిటీషనర్ పై రెస్పాండెంట్లపై సదరు క్రెడిటార్ ఐ.పి దాఖలు చేయగా పబ్లిక్ నోటీసు నిమిత్తమై వాయిదా ది. 29-03-2023 ఉన్నది. గౌ॥ కోర్టు వారి ఆర్డర్ ప్రకారము, ఎవరికైననూ, ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా లాయరు గారి ద్వారా హాజరై వాదనలు తెలుపుకొనవచ్చును.

వాయిదాతేది :29-03-2023 ఇట్లు.

యం. ఆరోగ్యం చౌదరి,
యం. శ్రీనివాసరావు,
కెవి. సుబ్రమణ్యం,
అడ్వకేట్స్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TIRUVURU
O.S.No.44/2022

Between:
Tadiboina Lakshmi Tirupatamma ...Plaintiff

AND

1.Vasa Venkateswara Rao
2.Done Venkata Ramesh Rasheed ...Defendants

వాది తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

టు:
ప్రతివాది నెం:1
వాసా వెంకటేశ్వరరావు, తండ్రి:ముత్తయ్య,
డోరు.నెం:10-632-67, చర్చి ఎదురు,
చెంచుకాలనీ వద్ద, బసవతారక నగర్,
ఎర్రబాలెం గ్రామం, మంగళగిరి మండలం,
గుంటూరు జిల్లా

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ తీసుకోనందున యీ పేపరు ప్రకటన ద్వారా దావా సమను శ్రీ కోర్టు వారు ఆర్డరు చేసి వున్నారు. సదరు ఈ నెంబరు దావా సమను ది.24-3-2023 న వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా కాని, లేక ప్లీడరు గారి ద్వారా కాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకోగలరు. అలా లేని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ పేపరు ద్వారా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది:24-03-2023
తిరువూరు,
తేది:11/03/2023

(Maddi Mallikharjuna Rao)
వాది తరపు న్యాయవాది,
ఫోన్ నెం:9849409141,
తెనాలి.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TIRUVURU
I.A.No.85/2023 IN O.S.No.44/2022

Between:
Tadiboina Lakshmi Tirupatamma ...Petitioner

AND

1.Vasa Venkateswara Rao
2.Done Venkata Ramesh Rasheed ...Respondents

వాది తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

టు:
ప్రతివాది నెం:1
వాసా వెంకటేశ్వరరావు, తండ్రి:ముత్తయ్య,
డోరు.నెం:10-632-67, చర్చి ఎదురు,
చెంచుకాలనీ వద్ద, బసవతారక నగర్,
ఎర్రబాలెం గ్రామం, మంగళగిరి మండలం,
గుంటూరు జిల్లా

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందున యీ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు చేసి వున్నారు. సదరు ఈ నెంబరు దావా మీ నోటీసుకై ది.24-3-2023 న వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా కాని, లేక ప్లీడరు గారి ద్వారా కాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకోగలరు. అలా లేని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ పేపరు ద్వారా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది:24-03-2023
తిరువూరు,
తేది:11/03/2023

(Maddi Mallikharjuna Rao)
వాది తరపు న్యాయవాది,
ఫోన్ నెం:9849409141,
తెనాలి.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-కారంపూడి

మండల కేంద్రమైన కారంపూడిలోని నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్‌లోని శ్రీ పోలేరమ్మ, పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు గణితి అమరయ్య తెలిపిన వివరాల ప్రకారం దేవా లయంలో తలుపుల తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని 12 మంగళ సూత్రాలు, వెండి పళ్ళెం, 2 వెండికిరీటాలు శఠగోపంతో పాటు కొన్ని విలువైన వస్తువులు అపహరించినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.3 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

KAVURI SUBBARAO COLLEGE OF NURSING
K.S.R. Nagar, Kalyani Nagar Extention, Palakaluru Road, Guntur-6.
Cell : 95732 72727, 98499 29919

B.Sc (N), P.B.B.Sc (N), M.Sc (N)
Management Seats (Girls only)

ADMISSION NOTIFICATION 2022-23

No.	M.Sc. (Nursing) Specialities	Total No.of Seats
1.	Medical & Surgical (Nursing)	2
2.	Psychiatry (Nursing)	2
3.	Obstetrics & Gynecology (Nursing)	2
4.	Community Health (Nursing)	2
5.	Paediatric (Nursing)	2

NO DONATION
★ M.Sc. (N) మేనేజ్‌మెంట్ సీట్స్ కన్వీనర్ ఫీజుకే ఇవ్వబడును
B.Sc (N) - 20
P.B.B.Sc - 12

ఒరిజినల్ స్టాంపులు పొలం పాస్ పుస్తకాలు పోయినవి

నిమ్మగడ్డ నాగేశ్వరరావు అను నేను కోయవారిపాలెం నుంచి ప్రత్తిపాడు మండలంలోని రిజిస్టర్ కార్యాలయం వద్ద స్టాంపులు మరియు పొలం పాస్ పుస్తకాలు ఒరిజినల్ తీసుకొని వచ్చి, పక్కనే టీ కొట్టు వద్ద కూర్చొని ఒరిజినల్ సర్టిఫికెట్ల కవరు మర్చిపోయి రిజిస్టర్ కార్యాలయంలోకి వెళ్లి అక్కడ అరగంట వరకు ఉండి చేతిలో ఒరిజినల్ కవర్ లేక పోయే సరికి టీ కొట్టు వద్దకు వచ్చి చూసుకోగా ఒరిజినల్ స్టాంపులు పాస్ పుస్తకాలు ఉన్న కవర్ పోయినది. కాబట్టి విషయాన్ని గమనించి ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ లేదా అడ్రస్ కి తెలపగలరు.

నిమ్మగడ్డ నాగేశ్వరరావు
S/o సాంబశివరావు
ప్రత్తిపాడు మండలం, కోయవారి పాలెం గ్రామం,
గుంటూరు జిల్లా - పిన్ 522019
ఫోన్ : 9666770509

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు ఐవి నాగమణి

పదో తరగతి పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల

పదవతరగతి పబ్లిక్ పరీక్షల పై అవగాహన కోసం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో తల్లిదండ్రులు సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు ఐ.వినాగమణి మాట్లాడుతూ ఈ ఏడాది 6 పేపర్లతో ప్రతి సబ్జెక్టుకు 100 మార్కులు అని, తొలి సారిగా భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం ఒకేరోజు జనరల్ సైన్స్ పరీక్ష నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణం ఇంట్లో తల్లిదండ్రులు కల్పించాలని సూచించారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్నారని , ఆడపిల్లల చదువుకు భరోసా ఇస్తున్నారని విద్యార్థుల తలిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉషారాణి, శ్రీలత, నరసింహారావు, నాగార్జునరాజు, ఝాన్సీ,వాణి, దివ్య జ్యోతి, సంపూర్ణ, హను మమ్మ, వెంకటరత్నం, ఆయేషా, ప్రమీల, కోటేశ్వరమ్మ, కమిటీ వైస్ చైర్మన్ మున్నీ, కమిటీ సభ్యులు మార్తమ్మ వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు పాల్గొ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

ప్రజాశక్తి-పెదకూరపాడు

నాణ్యమైన విద్యకు, క్రమ శిక్షణకు సెయింట్ ఆన్స్ పాఠశాలలు నిదర్శనమని మరోసారి రుజువైందని మదర్ అంతో నమ్మ అన్నారు. శనివారం సెయింట్ ఆన్స్ స్కూల్‌ను ఆమె తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన అంశాలను పరిశీలిం చారు. వారికి తగు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు సిస్టర్ వేలాంగణి జ్యోతి, ఉపా ధ్యాయుల చేస్తున్న కృషిని అభినందించారు. ప్రధానో పాధ్యాయురాలిని సత్కరించారు. తమపై ఎంతో నమ్మకంతో చిన్నారులను పాఠశాలకు పంపిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

హెచ్ఐవి/ఎయిడ్స్ పిల్లలందరూ మనోధైర్యం కలిగి ఉండాలని, చక్కగా చదువుకోవాలని పట్టణ ఎస్ఐ మోహన్ అన్నారు. శనివారం స్థానిక రాగన్నపాలెంలోని రోషన్ సర్వీసెస్ సొసైటీ,అరోరా ఫౌడేషన్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన పిల్లలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతినెల రెండో గురువారం ఉచిత మెడికల్ క్యాంపు, ప్రతినెల రెండో శనివారం పుట్టుకతో హెచ్ఐవి సంక్రమించిన చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా రోషన్ సొసైటీ సంస్థను కొనియాడారు. అనంతరం ఎస్సై చేతుల మీదగా 35 మంది చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ ఎవి రమణ, ఎం.సుధాక ర్, అనిత,నాగేంద్ర పాల్గొన్నారు.

వల్లేరు వాగు గుల్ల

- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
- వల్లేరు వాగు, గుండ్లకమ్మ నదీ పరివాహక ప్రాంతం నుండి భారీగా తరలింపు
- ఒక్కో ట్రాక్టర్ నుండి నెలకు రూ.30 వేల వరకూ ముడుపులు

ప్రజాశక్తి - నూజెండ్ల

వినుకొండ ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాలు, తరలింపు యథేచ్ఛగా సాగుతున్నాయి. నూజెండ్ల మండలం వల్లేరు వాగు, గుండ్లకమ్మ నది పరివాహక నుండి ఇసుక మాఫియా భారీగా తరలిస్తోంది. ముక్కెళ్ళపాడు రెవిన్యూ పరిధిలో వల్లేరు వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది అక్ర మార్కులు స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఇసుక విధానంతో ఏర్పడిన కొరతను అదునుగా చేసుకుని అక్రమార్జనకు పాల్పడుతున్నారు. తమ ఆగడాలకు అడ్డు రాకుండా అధికారులకు, అధికార పార్టీ నేతలకు ముడుపులు దండిగానే చెల్లిస్తున్నారని సమాచారం.

ప్రతిరోజూ తెల్లవారుజాము 3 గంటల నుండి ఇసుక మాఫియా రంగంలోకి దిగి ట్రాక్టర్లు, టర్బో లు, ట్రక్కుల ద్వారా రవాణా చేస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్‌కు నాలుగు యూనిట్ల ఇసుకను నింపి రూ.5 వేల వరకూ అమ్ముకుంటున్నారు. టర్బోల్లో అయితే 18-20 యూనిట్ల వరకు నింపి రూ.20 వేలకుపైగానే వసూలు చేస్తున్నారు. ఇసుక కొరత కారణంగా వినుకొండ ప్రాంతాల వారే కాకుండా ప్రకాశం జిల్లాలోని కొన్ని గ్రామాల వారూ ఈ ప్రాంతంలోని ఇసుకను కొనుగోలు చేస్తున్నారు.

ఇసుక తరలింపునకు అనుమతులు ఏమీ లేకున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పేరుకు అప్పుడప్పుడూ కొన్ని తనిఖీలతో సరిపెడుతున్నారని, అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల వల్ల కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇందుకు ప్రతిఫలంగా అధికారులకు ఒక్కో ట్రాక్టర్ నుండి నెలకు రూ.30 వేల వరకూ ముడుపులు అందుతున్నాయని, నూజెండ్ల మండలం నుండే సుమారు రూ.10 లక్షలకుపైగా ముడుతున్నాయని విశ్వసనీయ సమాచారం.

సోషల్ మీడియాపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - బెల్లంకొండ

స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. క్యాపిటల్ ఏరియా కౌన్సిల్ ఆఫ్ సొసైటీ (సిఎసి ఎస్), యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పల్నాడు జిల్లా పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎసిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గౌతమి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలోని ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాపై అవగాహన కలిగి ఉండాలి, తెలిసీతెలియక చేసిన పొరపాట్ల వల్ల జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో విద్యార్థులకు వివరించారు. రామాంజనేయులు మాట్లాడుతూ అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మానవ అక్రమ రవా ణా కేసుల సంఖ్య ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లో నమోదవుతున్నా యన్నారు. ఈ తరహా కేసుల నమోదుకు కారణం పేదరికం, నిరుద్యోగమన్నారు. ఎస్ఐ అల్లురయ్యరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మం గమ్మ, అమరావతి నుండి చైల్డ్ లైన్ కోటేశ్వరరావు, సిఎసి ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎలిజబెత్ రాణి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ గౌతమి

పెరుగుతున్న జ్వరాల కేసులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణ,మండల పరిధిలో జ్వరాలు, జలుబు, దగ్గుల కేసుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నాయి. సీజన్ మారుతున్న నేపథ్యంలో పగలు విపరీత మైన ఎండలు, రాత్రి సమయంలో చలిగాలుల వీస్తు న్నాయి. దీంతో ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారు. దగ్గు, వికారం,వాంతులు, గొంతు నొప్పి, జ్వరం, ఒళ్లు నొప్పులు, విపరీతంగా నోరు ఎండిపోవడం, కొన్ని సంద ర్భాల్లో అతి సారం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి.ఈ తరహా లక్ష ణాలతో ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య పెరుగు తోంది.

జ్వరం తగ్గినా.. దగ్గు మూడు వారాల వరకు ఉంటుంది

ఇండియన్ మెడికల్ అసో సియేషన్ (ఐఎంఎ) పట్టణ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ పిల్లల వైద్యులు కొల్లా అమర్ ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. ఇలాంటి లక్షణాలతో తమ వద్దకు వస్తున్న రోగులకు యాంటీ బయాటిక్స్ తీసుకోవద్దని సూచి స్తున్నట్లు చెప్పారు. ప్రతి రోగికి వచ్చే ఇన్‌ఫెక్షన్ సాధారణంగా 5 నుండి 7 రోజుల వరకు ఉంటుందన్నారు. చివరి మూడు రోజుల తర్వాత జ్వరం తగ్గిపోతుందని అన్నారు. కానీ దగ్గు మాత్రం మూడు వారాల వరకు ఉంటుందని వివరిం చారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా వైరస్ కేసులు బాగా నమోదవు తున్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చెప్పిందన్నారు.

వైద్యులు కొల్లా అమర్

ఇన్‌ఫ్లుయెంజా, ఇతర వైరస్‌ల కారణంగా అక్టోబరు నుండి ఫిబ్రవరి మధ్య కాలా నుగుణంగా జలుబు, దగ్గు రావడం సర్వ సాధారణ మన్నారు. వీటి బారినపడ్డవారు యాంటీ బయాటిక్స్ తీసు కోవడం ప్రారం భిస్తారని, మోతాదుకు మించి వాడడం మంచిది కాదన్నారు. కాచి చల్లార్చిన మంచి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, దీంతో పాటు బార్లీ, మజ్జిగ, కొబ్బరినీళ్ల తీసుకుంటే మంచిదని సూచించారు. సాధ్యమైనంత వరకు ఎక్కువసేపు ఎండలో తిరగ కుండా ఉండటం, అత్యవసరం అనుకుంటే ఎండ నుంచి తలకు రక్షణగా కండువా గాని, టోపీ లాంటివి ధరించాలని ప్రజలకు సూచించారు. ఏదైనా అత్యవసరం అనుకుంటే డాక్టర్ సలహా తీసుకోవటం మంచిదని చెప్పారు.

జాతీయ భద్రతా వారోత్సవాలు ముగింపు

కేసీపీ ఉద్యోగుల ర్యాలీ

ప్రజాశక్తి - మాచర్ల

జాతీయ భద్రతా వారోత్సవాలు ముగింపు వేడుకలలో భాగంగా స్థానిక కేసీపీ ఉద్యోగులు శనివారం సిమెంట్ ఫ్యాక్టరీ ఎదురుగా వున్న రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి కేసీపీ అధికారి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ , వారోత్సవాల ముగింపు సందర్భంగా తెలుసుకున్న విషయాలను పని ప్రదేశాలలో అన్వయించుకుని ప్రమాదలకు దూరంగా ఉండాలని, మరొకరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలకు నిరసనగా తాడేపల్లిలో ఇంటింటా ప్రచారాలు, గ్రూపు మీటింగులు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు అన్నారు. శనివారం తాడేపల్లి నెహ్రూబొమ్మ సెంటర్‌లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మిక, కర్షక ర్యాలీకి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. రైతు సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరెడ్డి, డి. విజయభాస్కర్‌రెడ్డి, బుల్లి కోటిరెడ్డి, సిహెచ్ లక్ష్మారెడ్డి, టి. నరసారెడ్డి. బి.గోపిరెడ్డి, ఎం.సాంబిరెడ్డి, ఎం.మహేశ్వరరెడ్డి, టి.సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఉండవల్లి సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్ ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, 'చలో ఢిల్లీ' ప్రాధాన్యతను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, వెంకన్న, దర్శి చినదుర్గారావు పాల్గొన్నారు.

బ్రోచర్లను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

బాలోత్సవం జయప్రదం కోసం బ్రోచర్లతో ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

కాన్ఫిడరేషన్ ఆఫ్ అపార్టుమెంట్ అసోసియేషన్ (క్యాట్), మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉగాది సందర్భంగా కుంచనపల్లి అరవింద హైస్కూల్‌లో జరుగుతున్న బాలోత్సవానికి సంబంధించి బ్రోచర్ల పంపిణీ కార్యక్రమం పట్టణంలోని బైపాస్ రోడ్డు అపార్టుమెంట్‌లో ఉత్సాహంగా సాగుతోంది. ముఖ్యమంత్రి ఇంటి సమీపంలోని నవోదయ కాలనీ, మణిపాల్ ఆసుపత్రి సమీపంలో, కుంచపల్లిలోని అపార్టుమెంట్లలో ఐదు దళాలుగా ఏర్పడి కరపత్రాల పంపిణీ చేశారు. కుంచనపల్లి ప్రాంతంలోని అపార్టుమెంట్లలో బాలోత్సవం నిర్వాహకులు అమ్మిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో బాలోత్సవం బ్రోచర్ల పంపిణీ చేశారు. ఆశ్రమం రోడ్డులోని సిఎస్ఆర్ కళ్యాణమంటపం వైపు అపార్టుమెంట్లలో బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి,నిర్వాహకులు కొట్టే కరుణాకర్‌రావు, రియాజ్ బాషా ఆధ్వర్యంలో బ్రోచర్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ, నాగరాజులు పాల్గొన్నారు.బాలోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర బాలోత్సవాల కన్వీనర్ పి.మురళీకృష్ణ, ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, అరవింద హైస్కూల్ ప్రతినిధి సాంబిరెడ్డి పరిశీలించారు. కల్చరల్ ప్రోగ్రామ్‌లకు సంబంధించి స్టేజీల ఏర్పాటు, ప్రధాన స్టేజ్ ఏర్పాటుకు చేయాల్సిన పనులను సంబంధిత వ్యక్తులకు అప్పగించారు.

కౌలు చెల్లించాలని అసైన్డ్ భూముల్లో దళితుల ఆందోళన

అసైన్డ్ భూముల్లో నిరసన తెలుపుతున్న దళిత రైతులు

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు ప్రాంతంలోని మెట్ట అసైన్డ్ భూములకు సంబందించిన కౌలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని తుళ్లూరు - దొండపాడు మధ్య అసైన్డ్ భూముల్లో దళితులు శనివారం ఆందోళన చేపట్టారు. మెట్ట అసైన్డ్ భూముల వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని తక్షణమే కౌలు చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏడేళ్ల పాటు కౌలు ఇచ్చి ఇప్పుడు అసైన్డ్ భూముల్లో అక్రమాలు జరిగాయంటూ రాజధాని 29గ్రామాలకు చెందిన పేద అసైన్డ్ రైతులైన దళితులను ఇబ్బందులు పెట్టడం సబబు కాదని ప్రభుత్వానికి హితవు పలికారు. కౌలు చెల్లించాలంటూ ఇప్పటికి అనేకమార్లు అధికారులను కలిసి వేడుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. దీంతో పొలాల వద్దకు వచ్చి ఆందోళన చేపట్టామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కౌలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో అసైన్డ్ రైతులు జె.ఏడుకొండలు, మేకల చిన్నబ్బాయ్, అంకం సువర్ణ కమల, మేరిగ నాగేశ్వరరావు (బుజ్జి), పేరం బాబురావు, కంతేటి నాగేంద్రం, వెలగలేటి బుల్లెబ్బాయి, బేతు ఆనందరావు పాల్గొన్నారు.

15 నుండి యానిమేటర్ల ఆందోళనలు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు :రాష్ట్ర ప్రభుత్వం యానిమేటర్లకు రూ.10వేలు వేతనం ఇస్తామన్న హామీ, తదితర హామీల అమలు కోరుతూ ఈనెల 15వ తేదీ నుండి ఆందోళనలు చేపడుతున్నట్లు ఎపి వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు దండాలక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యానిమేటర్లకు రూ.10వేల వేతనం ఇస్తున్నామని చెప్పుకుంటూ ప్రకటనలు ఇస్తున్న ముఖ్యమంత్రి ఆచరణలో రూ.8వేలు మాత్రమే ఇస్తున్నారని, అవి కూడా క్రమం తప్పకుండా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మూడు సంవత్సరాల కాలపరిమితి, 45ఏళ్ల వయోపరిమితి, గ్రేడింగ్ విధానం రద్దు వంటి హామీలు అమలు చేయాలని కోరారు. అలాగే యానిమేటర్లకు వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోనే వేతనాలు వేయాలని, స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయడం ప్రధాన కర్తవ్యం కాకుండా, కోళ్ల పశువుల పెంపకాన్ని ప్రోత్సహించాలంటూ యానిమేటర్లకు టార్గెట్లు పెట్టి బలవంతంగా కోళ్లను, గొర్రెలను, విత్తనాలను అమ్మించే పద్ధతులు మానుకోవాలని హితవుపలికారు. యూనియన్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ మార్చి 15వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో ఎపీఎం కార్యాలయాలలో, మార్చి 17న స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని, మార్చి 20న డిఆర్‌డిఎ పీడీ కార్యాలయాల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలలో యానిమేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధ్యక్షురాలు డెబోరా సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పద్మ, షాజా, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

నేటి యువతకు జ్యోతిరావు పూలే ఆదర్శం

మాట్లాడుతున్న పి. వరప్రసాద్ మూర్తి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

విశ్వ విద్యాలయంలోని జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రంలో శుక్ర శనివారాల్లో జరిగిన జాతీయ సదస్సు శనివారం ఘనంగా ముగిసింది. శనివారం ముఖ్య అతిధిగా హాజరైన విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వర ప్రసాద మూర్తి మాట్లాడుతూ సామాజిక వైతాళికులలో అగ్రగణ్యులు పూలే దంపతులని 18వ శతాబ్దం నుండి, నేటి 20వ శతాబ్దం వరకు పూలే తీసుకొచ్చిన సంస్కరణల ప్రతి ఫలాలను నేటి సమాజం అనుభవిస్తుందని, పూలే దంపతులు ఎంతో మందికి ఆదర్శనీయులని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సమాన స్వేచ్ఛ హక్కుకై పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే అని పేర్కొన్నారు. అణచి వేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. పూలే విద్య వివక్షత, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. సమాజంలో మహిళలను సైతం విద్యావంతులుగా చేయాలని తలచి మొట్ట మొదటిగా మహిళా విద్యను తీసుకొచ్చిన వ్యక్తులు పూలే దంపతులని తెలిపారు.యువత పూలే తీసుకొచ్చిన సంస్కరణలపై మరింతగా అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. సదస్సుకు ఆచార్య ఎమ్ త్రిమూర్తిరావు అధ్యక్షత వహించారు. నేటి కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎస్ పి. శ్రీమతి షరీమా బేగం , మహిళా విభాగం ఆచార్య శాంతిశ్రీ; ఆచార్య రవి శేఖర్,ఆచార్య అబ్దుల్ నూర్ భాషా, పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి,అధ్యక్ష,కార్యదర్శి చేరుకూరి సుశీల,రాచూరి వేణు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. జీతాలు ఇవ్వకపోయినా, చార్జీలకు డబ్బులు ఉన్నా లేకపోయినా, మేము చెప్పిన ఊరెళ్ళి అక్కడ పని చేయాలంటూ సిఆర్‌డిఎ సూపర్ వైజర్‌లు ఆదేశాలు జారీ చేస్తున్నారని వారు మండిపడ్డారు. కార్మికులను పొమ్మనకుండా పొగ పెడుతున్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మాట వినకపోతే పని నుండి తొలగిస్తామంటూ కార్మికులను బెదిరిస్తున్నారని అన్నారు.పెండింగ్ ఉన్న పీఎఫ్‌ను కార్మికుల ఖాతాలలో జమ చేయాలని,ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరారు.దేశంలో కొత్త వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కార్మికుల రక్షణ, భద్రత కోసం వెంటనే మాస్కులు, గ్లవుజులు,రక్షణ పరికరాలు అందజేయాలని వారు కోరారు.

లుక్కా సోమేష్ ను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

రంగస్థల కళాకారుడు సోమేష్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శనివారం, ఆదివారం ఎన్టీఆర్ వ్యక్తిత్వంపై నటించిన సినిమాలపై ఆయన రాజకీయ జీవితంపై చర్చా కార్యక్రమాన్ని స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రంగస్థల కళాకారుడు లుక్కా సోమేష్ సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో వక్తలు తులాబందుల శ్రీనివాసరావు, మేడూరి భాస్కరరావు ఎన్టీఆర్ చిత్రాల నిర్మాతలు అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాలమల్లేశ్వరరావు, డి.భవాని ఎన్టీఆర్ జగన్, ఎ.వెంకటేశ్వరరావు,కె.ఏడుకొండలు, కె. నాగభూషణం, పి అశోక్, పి సత్యనారాయణ, భోగ వసంత రాయుడు, డి. కృష్ణారావు,వి.భీమేశ్వర ప్రసాద్, డి.భాస్కర్, ఉమ్మలనేని ధర్మారావులు పాల్గొని సోమేష్‌ను సత్కరించారు.

యువత వ్యసనాలకు బానిస కావొద్దు

ప్రజాశక్తి-ఎఎన్‌యు

భారతదేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర వహించనున్నదని, యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని ఎన్ఆర్ఐ హస్పిటల్ డా.ఫణి భూషణ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సదస్సులో ఆయన గౌరవ అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగివేమన విశ్వవిద్యాలయ సైకాలజీ విభాగ అధిపతి డా.లలిత మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కార మార్గాలపై సోదాహరణంగా చర్చించారు. ప్రముఖ సైకాలజిస్ట్ డా.విశేష్ మాట్లాడుతూ యువతకు తమపై తమకు ఆత్మ విశ్వాసం కలిగేలా సామాజిక పరిస్థితుల గురించి వివరించారు. సదస్సు అధ్యక్షులు విశ్వ విద్యాలయ దూర విద్యాకేంద్ర విభాగ బాధ్యులు ఆచార్య భట్టు నాగరాజు మాట్లాడుతూ సైకాలజీ విభాగంలో ఆచార్య విమలగారి సేవలు మరువలేనివని విద్యార్థుల కోసం మరిన్ని సేవలు అందించడానికి విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి సిద్ధంగా ఉన్నారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆచార్య డా.బి.ప్రసాద్ బాబు, డా.ఎమ్ వసంతరావు, డా.అనుపమ తదితరులు సదస్సును సమన్వయం చేశారు.

స్నేహ సంబంధాలు మెరుగు పరుచుకోండి

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రతి విద్యార్థి జీవితంలో కళాశాల రోజులు మరువలేని వని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్‌రెడ్డి అన్నారు. మం డలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఎఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటువంటి వేడుకలతో విద్యార్థులలో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులు పట్టుదలతో శ్రమించి లక్ష్యాన్ని సాధిం చాలన్నారు. ఒలంపిక్స్ లో 28 బంగారు పతకాలు సాధించిన అమెరికన్ స్విమ్మర్ మైకేల్ ఫెల్ఫ్ జీవిత గమనంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు, సవాళ్లు అవమానాల గురించి ప్రస్తావించారు. ఆన్‌లైన్ యాప్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, యాప్ లు ఇన్‌స్టాల్ చేయడం వలన తమ యొక్క వ్యక్తిగత సమాచారం అంతా ఆ మోసగాళ్ల చేతిలోకి వెళుతుందని చెప్పారు. ఆ సమాచారాన్ని ఉపయోగించుకొని వ్యక్తిగత దూషణలకు, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులతో మానసికంగా కుంగదీస్తారని అన్నారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి సమాజం పట్ల బాధ్య తగా వ్యవహరించాలన్నారు. జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పీ విజయభాస్కరరావు, రూరల్ సీఐ భక్తవత్సలరెడ్డి, ఎఎంరెడ్డి విద్యా సంస్థల ప్రెసిడెంట్ జి.చంద్రశేఖర్ రెడ్డి, ఏ.ఎమ్ రెడ్డి ఇంజనీరింగ్ కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ జయకృష్ణ, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ భార్గవ భూషణ్, డిప్లమో ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ సురేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ఫేర్‌వెల్ డే వేడుకల్లో మాట్లాడుతున్న ఎస్పీ రవిశంకర్ రెడ్డి

కాలయాపనొద్దు.. ఆధారాలు బయట పెట్టండి

ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఇటీవల కొంతకాలంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిపై అనేక ఆరోపణలు చేస్తున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు చేస్తున్న అనేక ఆరోపణలతో ఒకరిపై ఒకరు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకున్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి హత్యారాజకీయాలకు తన వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగాది రోజున చర్చకు సిద్ధమని ఇటీవల అరవిందబాబు చెప్పిన నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది రోజున చర్చ అంటూ కాలయాపన ఎందుకని ఆధారాలు ఉంటే మీడియా ముఖంగా బయట పెట్టాలని డిమాండ్ చేశారు. వినుకొండ రోడ్డులో ఉన్న 120 ఎకరాల వెంచర్ తన అను చరులదని అందులో ఉన్న 26 ఎకరాల అసైన్డ్ భూమిని ఎవరికి విక్రయించలేదని ఆ భూమిలో పార్క్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం రెండు విడతలుగా రూ.20 కోట్లు చొప్పున రెండు సార్లు ఇచ్చిందని ఆరోపణ చేయడం ఆయన అవివివేకానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చినట్లు ఒక్క జిఒ చూపించినా తాను రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు. చదల వాడ తనపై ఎన్నో ఆరోపణలు చేశారని, ఆధారాలతో ఏ ఒక్కటీ నిరూపించినా దేనికైనా సిద్ధమేనని ఎమ్మెల్యే అన్నారు.

ఆదర్శ రైతు గోశాలకు సందర్శన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో గ్రామ పెద్దలు ఆదర్శ రైతు గోగినేని కోటేశ్వరరావుకు చెందిన గోశాలను ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి శని వారం సందర్శించారు. డెబ్బై ఏళ్ల వయసు గల కోటేశ్వరరావు, 300 గోవులను పోషణ చేస్తూ సంవత్సరానికి 500 టన్నుల ఘనజీవామృతం తయారుచేసి ఈ వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ అందుబాటులో ఉంచుతున్నారన్నారు. రైతులందరూ వేసవిలో పొలాలు ఖాళీగా ఉంచకుండా పిఎండిఎస్ అయిన 30 రకాల నవధాన్య విత్తనాలు, చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, కూర గాయలు, ఆకుకూరలు మొదలైనవి విత్తన గుళికలు తయారు చేసి వేసుకోవాలని తెలియజేశారు.

టిడిపి తలార్లపల్లి అధ్యక్షునిగా ఏడుకొండలు

ప్రజాశక్తి-నూజెండ్ల

నూజెండ్ల టిడిపి అధ్యక్షులు మీసాల మురళియాదవ్ అధ్యక్షతన సంస్థాగత ఎన్నికలు శుక్రవారం రాత్రి నిర్వహించారు. నూజెండ్ల మండలం తలార్లపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షునిగా ఒంటేరు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా రావిపూడి శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు మీసాల సునీల్, తెలుగు మహిళ అధ్యక్షురాలుగా మోతడక పద్మావతి, తెలుగు రైతు అధ్యక్షులుగా మద్దిరెడ్డి అంజిరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులుగా నల్లగండ్ల పోలు రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గుడిపూడి రమేష్,ఐటిడిపి (సోషల్ మీడియా) అధ్యక్షులుగా మీసాల అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మురళి యాదవ్ మాట్లాడుతూ జరిగిన ఈ నాలుగేళ్లలో వెనుకబడిన వర్గాలకు సంబంధిత కార్పొరేషన్లలో రుణాలు ఇవ్వకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి బి.అంజిరెడ్డి ,యూనిట్ ఇన్‌ఛార్జి కె.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానిటరింగ్ కమిటీ సభ్యుడికి అభినందనసభ

ప్రజాశక్తి-వినుకొండ

పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన నాగిరెడ్డిపల్లికి చెందిన పెద్దిటి పొలేష్‌ను అభినందించారు. స్థానిక జాషువా కళా ప్రాంగణంలో రెడ్డిబోయిన ప్రసన్నకుమార్ అధ్యక్షతన శనివారం ఆత్మీయ అభినందనసభ నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, కౌన్సిలర్ షకీలా దస్తగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలని, పదిమందికి ఉపయోగపడాలనుకునే వ్యక్తి పొలేస్ అని ప్రశంసించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చదువు కున్న, క్రమశిక్షణ కలిగిన బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత లభించిందన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ బలహీనవర్గాలు ఉన్నతంగా ఎదగాలంటే మంచి అలవాట్లను కలిగి ఉండి, మంచి సంస్కృతిని అవలంబించాలన్నారు. కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ చిత్తశుద్ధి కలిగిన నాయకులు ఉండటం వల్లే ఈ నియోజకవర్గంలో దళితులకు ఉన్నత పదవులు లభిస్తున్నట్లు చెప్పారు. అనంతరం దళిత, గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో 'మూక్ నాయక్' అవార్డు ప్రదా నోత్సవం జరిగింది. కార్య క్రమం లో ఎంపిపి ఎం.జయరామిరెడ్డి, జడ్పి టిసి జె.రాములు రామయ్య, సిహెచ్ జాన్ సుందర్ రావు, పి.విజయబాబు, పి.దేవదాసు తది తరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న కృష్ణారావుకు సన్మానం

ప్రజాశక్తి-నరసరావుపేట

ఉత్తమ సేవ నంది అవార్డు అందుకున్న విభిన్న ప్రతిభావంతులు యేనుగంటి వెంకట కృష్ణారావును శనివారం నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కర్నాటి మాట్లాడుతూ విజయవాడ మహిళా వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్, వాసవి క్లబ్ సూపర్ స్టార్ విద్యాధరపురం సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు విశిష్ట సేవా నంది-2023 పురస్కారాన్ని అందుకున్న కృష్ణారావును వికలాంగులు స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. 1989లో ఏర్పడ్డ నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘానికి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కృష్ణారావు ఈ అవార్డు అందుకోవడం వికలాంగులకే గర్వకారణమన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్‌గా, గుంటూరు విశ్వ సంపద ఫౌండేషన్ కో ఫౌండర్‌గా, వృద్ధాశ్రమం స్థాపించి వృద్ధులకు చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. కార్యక్రమంలో వినియోగదారు సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి, వాణిజ్య పన్నుల అధికారి చిలకా ఆనంద్ కుమార్, పిడుగురాళ్ల జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, సంఘం రాష్ట్ర కార్యాలయం ఇంచార్జి కటారి శ్రీనివాసరావు యాదవ్, బి.రెడ్డి శ్రీనివాసరెడ్డి, కానాల గంగయ్య, గంటా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావును సన్మానిస్తున్న వికలాంగుల సంఘ నాయకులు

నేతి వెంకన్న స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-రాజుపాలెం

పల్నాడు తిరుమలగా పేరొందిన దేవరంపాడు నేతి వెంకన్నస్వామి మూడవ శనివారం తిరునాళ్లను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్‌నాథ్‌లు హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భాగా మంత్రులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. అదేవిదంగా పల్నాడు,గుంటూరు జిల్లాల నలుమూలల నుండి సందర్శకులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

మృతురాలి కుటుంబానికి జూలకంటి పరామర్శ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం భైరవునిపాడులో గత ఆదివారం మృతి చెందిన గుర్రపుశాల నాగమ్మ (55) కుటుంబాన్ని మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి శనివారం పరామర్శించారు. నాగమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుం బానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్,బోయా గోపిరెడ్డి,గుండాల శ్రీనువాస్ యాదవ్,నడ్డి పెద్దిరాజు ఉన్నారు.

సర్టిఫికెట్లు అందుకున్న రక్తదాతలు

ఉపాధి శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి- విజయపురిసౌత్

పట్టణంలోని సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో, హైదరాబాద్ అభయ ఫౌండేషన్ సీడ్ సంస్థ సహకారంతో ఉచిత ఉపాధి శిక్షణా తరగతుల్లో భాగంగా బ్యూటిషన్ కోర్సు శనివారం ప్రారంభమైంది. మాచర్ల డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణి, అభయ ఫౌండేషన్ నిర్వాహకులు బాలచంద్ర ముఖ్యఅతిథులుగా పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు. ముందుగా రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. బ్యూటీషియన్ కోర్సు నేర్చుకునే 20 మంది మహిళలకు 50 శాతం సబ్సిడీతో మేకప్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాటాడుతూ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ సహకారంతో ఉచిత ఉపాధి శిక్షణ తరగతులలో భాగంగా ఉచిత బ్యూటీషియన్ తరగతులను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. బాలచంద్ర మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ సీడ్ సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలనునిర్వహిస్తున్నామని అందులో భాగంగానే ఉచిత ఉపాధి శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు చెప్పారు. ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమం యువతకు చక్కని అవ కాశమని అన్నారు. కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ ప్రెని డెంట్ అక్కినేని అనిల్, సత్యసాయి విద్యావిహార్ ప్రధానోపాధ్యాయురాలు వై.రమాదేవి, కొరటా వెంకటేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నెల 28న తెనాలి పర్యటన సందర్భంగా తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు అందించిన అర్జీదారుల్లో నలుగురికి సిఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం పంపిణీ చెక్కులను శనివారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలసి అందజేశారు.తెనాలి మండలం, పెదరావురుకు చెందిన బిక్కి కమలకుమారికి రూ.2 లక్షల చెక్కును అందించారు.తెనాలి పట్టణం ఐతానగర్‌కు చెందిన వికలాంగురాళ్లు అయిన కందుల అహల్య, కందుల అమూల్యకు వైద్యం కోసం సిటీ న్యూరో హాస్పిటల్, హైదరాబాదుకు పంపడం జరిగిందని, టెస్ట్ అనంతరం రిపోర్ట్స్ రావాల్సి ఉందన్నారు. రిపోర్ట్‌ను బట్టి వైద్యానికి అయ్యే ఖర్చును సియం రిలీఫ్ ఫండ్ నుండి ప్రభుత్వమే భరిస్తుందన్నారు.వీరికి ఆర్థిక సాయం క్రింద చెరో రెండు లక్షల రూపాయల చెక్కులను అందించారు. పుట్టు మూగ, చెవిటి వారు అయిన తెనాలి మండలం, ముత్తంశెట్టి పాలెంకు చెందిన దామర్ల చంద్రశేఖర్‌కు రూ.2 లక్షలు చెక్కు అందించి, చికిత్స కోసం ఆర్ఆర్ హాస్పిటల్‌కు పంపడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లా అమర్తలూరుకు చెందిన పోలియో బాధితురాలు, మానసిన వ్యాధులతో బాధపడుతున్న కొల్లూరు ఝాన్సీకి రూ.1లక్ష చెక్కును అందించారు. వీరిని మణిపాల్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రిఫర్ చేశారు. మొత్తం అర్జీలు ఇచ్చిన తొమ్మిది మందిలో నలుగురికి చెక్కులు అందించామని, మిగిలిన నలుగురు అర్జీదారుల సమస్యల పరిష్కారానికి సిఎం కార్యాలయం పర్యవేక్షిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ కే.చంద్ర శేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. వెంకట శివరామి రెడ్డి పాల్గొన్నారు.

చెక్కులు అందచేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

టిబి రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రధానమంత్రి టి.బి.ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని టిబి వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార పదార్థాలు, ఫుడ్ బాస్కెట్‌లు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు.3 కేజిల రాగిపిండి, ఒక కేజి వేరుశనగ గుండ్లు, కేజి పంచదార, కేజి శనగలు, లీటరు వంటనూనె కలిగిన కిట్లను 30 మంది టి.బి.వ్యాధిగ్రస్తులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 2వేల మంది టి.బి పేషెంట్లకు ఆర్థిక చేయూత ఇచ్చిన ఎస్‌బిఐ కనెక్ట్ టు ఆంధ్ర ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ విభాగం వారిని, ఐటిసి ప్రైవేటు లిమిటెడ్ హెచ్‌ఆర్ విభాగం వారిని, నాట్కో ఫార్మాస్యూటికల్స్ ట్రస్ట్ విభాగం వారిని, వివిధ శాఖల అధికారుల్ని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల్ని అభినందించారు.కార్యక్రమంలో జెసి రాజకుమారి, డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు, టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టిబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ బి.లక్ష్మానాయక్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.ప్రభావతి, చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.రఘు, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ పి.విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గ్రేసమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చేకుర్తి గ్రేసమ్మకు శ్రావణ్‌కుమార్ నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం వెంకటపాలెం గ్రామ మాజీ సర్పంచ్ చేకుర్తి రవిబాబు తల్లి గ్రేసమ్మ ఇటీవల మృతి చెందారు. శనివారం గ్రేసమ్మ సంస్మరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. గ్రేసమ్మ చిత్ర పటానికి శ్రావణ్‌కుమార్‌తోపాటు పలువురు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు.

సర్పంచ్ చొప్పర ప్రీతికి పరామర్శ

ప్రజాశక్తి- తెనాలి

తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్న కొలకలూరు సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతిని సర్పంచుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ఘటన వివరాలను సర్పంచ్ ద్వారా తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరురాలు, మహిళా సర్పంచ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏదైనా అభ్యంతరకర పరిస్థితులున్నా, సమస్యలున్నా లిఖితపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ, భౌతిక దాడికి పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు ప్రత్యక్షంగా ఉండి కూడా చోద్యం చూడటం విచారకరమన్నారు. తక్షణమే జిల్లా ఎస్పీ స్పందించి దాడికి పాల్పడిన రమేష్ పైన, పోలీసుల జోక్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలభారత పంచాయితీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాం జనేయులు, సర్పంచుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముప్పాళ్ళ మనోహర్, ఎ.సాంబశివరావు పాల్గొన్నారు

సర్పంచ్ చొప్పర ప్రీతిని పరామర్శిస్తున్న జిల్లా, రాష్ట్ర నాయకులు

పరస్పర కేసులు నమోదు

కొలకలూరు సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి, అదే గ్రామానికి చెందిన దండోరా నాయకులు పొన్నెకంటి రమేష్ మధ్య జరిగిన ఘర్షణపై రూరల్ పోలీసులు పరస్పర కేసులు నమోదు చేశారు. గ్రామంలో ఓ స్థలానికి సంబంధించిన వివాదంలో ఇరువురి మధ్య జరిగిన పరస్పర దాడుల్లో ఎవరికి వారు తమపై దాడులు జరిగాయంటూ ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ ఇరువురు వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువురు ఫిర్యాదుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.

వైద్య పరీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

ఇంటివద్దకే వైద్య సేవలు

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద కనబరుస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. శనివారం తుళ్లూరు మండలం లింగాయపాలెం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్నపాటి అనారోగ్యాలకు పిహెచ్‌సి, సిహెచ్‌సి, పెద్ద ఆస్పత్రులు,ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం అమలు ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా పిహెచ్‌సిలలో పనిచేసే ఇద్దరు వైద్యులకు ఆ పరిధిలో ఉన్న సచివాలయాలను కేటాయిస్తారని,ఒక వైద్యుడు పిహెచ్‌సిలో ఉంటే, మరో వైద్యుడు 104 వాహనంలో గ్రామాలకు వెళ్లి తనకు కేటాయించిన సచివాలయ పరిధిలోని కుటుంబాలకు వైద్య సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మాదల మహేంద్ర,ఆలూరి శ్రీనివాసరావు, కె.రాజేష్, కె.చిన వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రమదానంతో మానసిక, శారీరక వికాసం

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల విశ్వ భారతి ఫార్మసీ కళాశాలలో శనివారం కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు మరియు పేస్ సొసైటీ సంయుక్త సౌజన్యంతో శ్రమదాన్ శిబిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మేడికొండూరు సిఐ వాసు మాట్లాడుతూ శ్రమదాన కార్యక్రమాల వలన మానసిక, శారీరక వికాసం కలుగుతుందన్నారు. మారుతున్న సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో విధంగా పబ్లిక్ స్థలాల్లో శ్రమదానం చేస్తూ స్వచ్ఛ భారత నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ శ్రమదాన్ శిబిరంలో భాగంగా మొక్కలు నాటడం, వాటి పరిరక్షణ, పేరేచర్ల పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, ఇంకుడు గుంతలు, కంపోస్ట్

తయారు చేయుట కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో పేరేచర్ల సర్పంచ్ రాజ్ కుమార్, డా ఎం సునీల్, ప్రిన్సిపాల్, డా.జి నవీన్ బాబు, ట్రైడేంట్ హాస్పిటల్, పేస్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ శిరీష, పేస్ సొసైటీ సెక్రటరీ రమేష్ పాల్గొనున్నారు. శ్రమదాన్ శిబిరానికి హాజరైన వాలంటీర్లందరికి నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు తరుపున సర్టిఫికెట్స్ అతిదులచే అందజేశారు.

బ్యాటరీతో నడిచే సైకిల్‌పై విద్యార్థులకు కెఎల్‌యులో అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:కెఎల్ విశ్వవిద్యాలయంలో ఉన్న ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) అధ్వర్యంలో రిమోట్ ద్వారా పనిచేసే పలు వాహనాల గురించి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు ఐఓటి విభాగ అధిపతి డాక్టర్ పి.సత్యన్నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశోధన మరియు అబివృద్ధి (ఆర్అండ్‌డి) భవనంలో నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమానికి వడ్డేశ్వరం, కుంచనపల్లి పరిసర గ్రామాలకు చెందిన పలు పాఠశాలలకు చెందిన బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ విభాగం వారు నిర్వహించిన పలు ప్రయోగాలను చూసి వైర్‌లెస్ విధానం వలన ఉపయోగాలను తెలుసుకున్నట్లు తెలిపారు. బ్యాటరీ సహాయంతో నడిచే సైకిల్‌ను విద్యార్థుల చేత విజయవంతంగా నడిపించి అది పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఐఓటి విభాగ అధిపతి డాక్టర్ పి.సత్యన్నారాయణ మాట్లాడుతూ రిమోట్‌తో కార్‌ను అదుపు చేయడం, డ్రైవర్ లేకుండానే నాలుగు చక్రాల వాహనాలు నడవడం, ఏదైనా వస్తువులు అడ్డుగా వచ్చిన సందర్భంలో వాహనాలు వాటంతటవే తనను తాను నియంత్రించుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు ఆయన వివరించారు. తమ విశ్వవిద్యాయంలో ఐఓటి విబాగంలో చదువుతున్న విద్యార్థులు చెక్కలు, పలు రకాల బోర్డుల సహాయంతో రూపొందించిన రిమోట్ కార్ తయారీ గురించి విద్యార్దులకు వివరించినట్లు ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, స్కిల్ అభివద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కె.రామకృష్ణ పాల్గొన్నారు.

ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి

ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం సిఐటియు కార్యాలయంలో జరిగిన విస్తృత సమావేశంలో ఎన్నుకున్నారు. ఎయిమ్స్‌లో తొలగించిన 84 మందిని ఉద్యోగులను పనిలోకి తీసుకోకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని నూతన కమిటీ సమావేశంలో తీర్మానించారు. అధ్యక్షులుగా జి.కోటేశ్వరావు, కార్యదర్శిగా పి.శివ శంకర్, కోశాధికారిగా పి.సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా ఆర్.రంగారావు, ఫైనాన్షియల్ కమిటీ సభ్యులుగా కె.వెంకటరావు, కె.బుజ్జిబాబు, టి.రాంబాబు ఎన్నికయ్యారు.

పరీక్ష సామాగ్రి అందచేస్తున్న రాధ, నల్లయ్య తదితరులు

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అడవి తక్కెళ్లపాడులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సెల్లో పెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ యుకె రాజు, స్నేహితుడు రావెల నల్లయ్య, దాతల సౌజన్యంతో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి గుంటూరు రూరల్ మండలం, మహిళా విభాగం అధ్యక్షురాలు డి.రాధ, రావెల నల్లయ్య, ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజు, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, ఉపాధ్యాయులు నాగభూషణం, విశ్వేశ్వరరావు పాల్గన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్

గుంటూరు శ్రీ హస్పిటల్ వారి సౌజన్యంతో పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ఈ నెల 12వ తేదీన శ్రీ సమిష్ట హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారు బిఎండి ఎముకల పటుత్వ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ వీరనారాయణ, ఎన్‌సిసి అధికారి పాతూరి శ్రీనివాస్ తెలిపారు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు శిబిరంలో గ్యాస్ లివర్,జీర్ణకోశ వ్యాధి నిపుణులు ఎముకలు, కీళ్లవాతం, కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేడ్ గ్రంధి, కిడ్నీ, మూత్రశయం, క్యాన్సర్ వైద్య తదితర వ్యాధి నిపుణులు పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు 955 3119449. 988 5285 298 ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ మహాసంగ్రామం పాదయాత్ర శనివారం మంగళగిరి చేరుకుంది. కొత్త బస్టాండ్ సెంటర్లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాప్టిస్ట్ పేట, రత్నాల చెరువు, పాత మంగళగిరి ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. నాయకులు కె.నాగేశ్వరావు, ఇ.రామారావు, వి.సుధీర్‌బాబు, విక్టర్‌పాల్ పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే తొలగింపు ఆదేశాలు

ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ పర్యటన, వ్యాఖ్యలపై అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ విమర్శ - 20న సిఎం కార్యాలయ ముట్టడి జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - నరసరావుపేట

ఆరోగ్య కారణాల వల్ల అధికారిక సెలవులో ఉన్న అంగన్వాడీ హెల్పర్‌ను తొలగించేందుకు అధికార పార్టీ నాయకులు యత్నిస్తున్నారని, వారికి సహకరించేలా రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తీరు ఉందని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) విమర్శించింది. యూనియన్ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించారు. సమావేశానికి కోశాధికారి ప్రసన్న అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లాడారు. అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని, ఇబ్బందులకు గురిచేస్తే ఉద్యమిస్తామని అన్నారు. కారంపూడి మండలం చింతపల్లిలో అంగన్వాడీ కేంద్రాన్ని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి సందర్శించారని, విధుల్లో లేని అంగన్వాడీ హెల్పర్‌ను తొలగించాలంటూ పీడీని ఆదేశించడం రాజకీయ వేధింపేనని అన్నారు. ఆయన పర్యటన షెడ్యూల్‌లో ఈ కేంద్రంలో లేకపోయినా స్థానిక రాజకీయ నాయకులు తీసుకెళ్లారని, హెల్పర్ శివపార్వతిని తొలగింపజేసి ఆ స్థానంలో తమ అనుయాయులను నియమించుకునేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. శివపార్వతి కుమారుడు అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్నాడని, ఆ పనిమీద ఆమె అధికారికంగానే సెలవు పెట్టారని తెలిపారు. శివపార్వతికి అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న నిర్వహించే సిఎం కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని మల్లీశ్వరి పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు జయలక్ష్మి, శివపార్వతి, శోభ, మల్లీశ్వరి, వెంకటరమణ, జరీనా, సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో యూనియన్ నాయకులు

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ షుకూర్

కార్డియాక్ అరెస్ట్‌పై భాష్యంలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

అత్యవసర సమయంలో తక్షణ వైద్య సహాయాన్ని అందించటం ద్వారా వ్యక్తి ప్రాణాలు కాపాడవచ్చని గుంటూరు రమేష్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ కేసెస్ స్పెషలిస్ట్, ఎహెచ్ఎ ఇన్‌స్ట్రక్టర్ డాక్టర్ షుకూర్ అన్నారు. శనివారం స్థానిక భాష్యం మెయిన్ క్యాంపస్‌లో రమేష్ హాస్పిటల్స్ సౌజన్యంతో భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో కార్డియాక్ అరెస్ట్ సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి బేసిక్ లైఫ్ సపోర్ట్ ప్రోగ్రామ్ ద్వారా భాష్యం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి అవగాహన కల్పించారు. డాక్టర్ షుకూర్ మాట్లాడుతూ నేటి దైనందిన జీవితంలో మద్యం, ధూమపానం, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవటం, వంశపారంపర్యం, ఒత్తిడి వంటి కారణాల వల్ల ఎక్కువ మంది గుండెజబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. మొదటిలోనే వీటిని గ్రహించి, ముందస్తు జాగ్రత్త చర్యల ద్వారా రాబోయే ముప్పును నివారించుకోవచ్చన్నారు. కార్డియాక్ అరెస్ట్ సంభవించినప్పుడు మెదడుకు రక్త సరఫరా జరిగే సమయం ఎంతో కీలకమని, సిపిఆర్ చేయటం ద్వారా వ్యక్తి ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చో ప్రయోగాత్మకంగా ప్రత్యక్షంగా చేసి, చూపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్డియాక్ అరెస్ట్, సిపిఆర్ చేసే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్డియాక్ అరెస్ట్ అనేది వేగంగా సంభవిస్తుందని, దీనిని నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిబ్బందికి ఈ సదస్సు ద్వారా అవగాహన కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రమేష్ హాస్పిటల్స్ బ్రాండింగ్ హెడ్ సునీత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఫల్యం మన స్థాయిని తగ్గించకూడదు

ప్రజాశక్తి - నరసరావుపేట

విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పచుకోవాలని, అవి ఉన్నతంగానూ ఉండాలని విద్యార్థినులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. ప్రతిఒక్కరూ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రోత్సహించారు. 'ఎ డే విత్ కలెక్టర్' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని హోర్డ్స్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో మాట్లాడారు. లక్ష్య సాధనలో విఫలమైనా అది మీ స్థాయిని తగ్గించకుండా ఉండేలా చూసుకోవాలని, అందరూ ఉన్నత చదువులు చదవాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. తొలుత విద్యార్థులకు ఇనుప మంచాలను కలెక్టర్, ఎమ్మెల్యే అందించారు. తహశీల్దార్ రమణ నాయక్, హ్యాండ్సఫ్ కంప్రెషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెంజిమెన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనతను చెప్పేది.. భవితను చూపేది చరిత్రే

రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ది ప్రీ హిస్టారిక్ రీసెర్చ్ ఇన్ ఇండియా అంశంపై వర్సిటీలో సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మానవుని ఘనతను చెప్పేది, యువత భవితకు మేలైన నడతను చూపేది చరిత్ర అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీ హిస్టరీ-ఆర్కియాలజీ విభాగం ఆధ్వర్యంలో 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ది ప్రీ హిస్టారిక్ రీసెర్చ్ ఇన్ ఇండియా' అంశంపై శనివారం నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. బ్రిటీష్ వాళ్లు వచ్చే వరకూ భారతీయులకు దేశం అంతా ఒక్కటే అనే భావన లేదన్నారు. బ్రిటీష్ వారు భారతదేశ చరిత్రను అధ్యయనం చేసిన తర్వాతే చరిత్ర ప్రాధాన్యం తెలిసిందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న పాండిచ్చేరి విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎన్.చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రీ హిస్టరీ అనేది సైన్స్‌తో సంబంధించిన విభాగం అని వివరించారు. ఈ యూనివర్సిటీలో ఎంఎ ఆర్కియాలజీ చదవడం అనేది తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. కీలకోపన్యాసం చేసిన కర్ణాటక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రవీంద్ర కొరిసెట్టర్ మాట్లాడుతూ ప్రీ హిస్టారిక్ ప్రదేశాల గురించి భౌగోళికంగా విశిష్టత కలిగిన అంశాల గురించి వివరించారు. సదస్సులో రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్‌మూర్తి, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వీసీ

వైసిపిలో ముందస్తు కసరత్తు

వీక్షణం

గుంటూరు జిల్లాలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు దాదాపు ఏడాది సమయం ఉన్నా నియోజకవర్గాలకు బాధ్యుల ఎంపికపై అధికార ప్రతిపక్షాలు ఇప్పటికే దృష్టి సారించాయి. అయితే ఈ అంశంలో టిడిపి కంటే అధికార వైసిపి కొంత ముందజలో ఉంది. ప్రధానంగా పార్లమెంటు బాధ్యుల విషయంలో చర్చలు ప్రారంభించారు.

ఇటీవల వైసిపి అధినాయకులు నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులను పిలిచి చర్చించి ఈసారి గుంటూరు లోకసభ స్థానం నుంచి పోటీ చేయాలని సూచించారు. ఇందుకు ఆయన నిరాకరించారు. తాను నర్సరావుపేటలో ఇప్పటికే పలు అభివృద్ధి పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతులు వచ్చి ఉన్నాయని మరో అవకాశం వస్తే వీటిని పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పినట్టు తెలిసింది. అంతేగాక గుంటూరు లోక్‌సభ పరిధిలో పలు నియోజక వర్గాల్లో నెలకొన్న గందరగోళాన్ని ప్రస్తావించినట్టు తెలిసింది. ఆ అంశాలు తాము చూసుకుంటామని గుంటూరు నుంచి పోటీ చేయాలని కోరగా కృష్ణదేవరాయులు అయిష్టత వ్యక్తం చేశారని సమాచారం. లావు కృష్ణదేవరాయులు గుంటూరు నుంచి పోటీ చేయించి మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డిని నర్సరావుపేట నుంచి పోటీ చేయించాలనే ఆలోచనలో పార్టీ అధిష్టానం ఉంది.

గుంటూరు జిల్లాలో అభ్యర్థుల మార్పుపై వైసిపి అధిష్టానం వివిధ రూపాల్లో సర్వేలు చేయిస్తోంది. ఇప్పటికే తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఉండగానే అదనపు సమన్వయకర్తగా కత్తెర సురేష్‌కుమార్ వారం రోజులుగా గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటుండగా అధికారులు కూడా ఆయన్ను అనుసరిస్తున్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముస్తాఫా స్థానంలో ఆయన కుమార్తె నూరి ఫాతిమా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆమె వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని ముస్తాఫా ఆరు నెలల క్రితమే ప్రకటించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా ఉన్న చంద్రగిరి ఏసురత్నంకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం ద్వారా అసెంబ్లీ బరి నుంచి ఆయన్ను తప్పించినట్టయింది. సామాజిక సమీకరణలను బట్టి ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌కు అవకాశం ఇవ్వాలా? ఇతరులకు ఇస్తే ఎలా ఉంటుంది? అనే అంశంపై వైసిపి అధిష్టానం సర్వేలు చేయిస్తోంది.

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఈసారి గుంటూరు ఎంపిగా పోటీకి ఆసక్తి చూపుతున్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పల్నాడు జిల్లా ఒక నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని యోచిస్తున్నారు. మంగళగిరి బిసిలకు అవకాశం ఇవ్వనున్నట్టు తెలిసింది. మొత్తం గుంటూరు జిల్లాలో తెనాలి తప్ప మిగతా ఆరు నియోజకవర్గాల మార్పులకు అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పల్నాడు జిల్లాలో కూడా ఇదే తరహాలో మార్పులకు అవకాశం ఉన్నా గుంటూరు జిల్లాలో ఉన్నంతగా అక్కడ సమస్యలు లేవని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తొలుత గుంటూరు జిల్లాపై దృష్టి సారించిన వైసిపి అధిష్టానం క్రమంగా పల్నాడు, బాపట్ల జిల్లాలపై కూడా దృష్టి సారిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లా సమన్వయకర్త మర్రి రాజశేఖర్, పరిశీలకులు రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ఇతర నాయకులను పిలిచి వైసిపి ప్రాంతీయ కార్యాలయంలో నిత్యం చర్చిస్తున్నారు.

ఎ.వి.డి.శర్మ

వెలగపూడిలో ప్ల కార్డులతో నినాదాలు చేస్తున్న రాజధాని రైతులు, మహిళలు

గో బ్యాక్.. గో బ్యాక్ రాజధాని ద్రోహులు

కత్తెర సురేష్‌కుమార్‌కు వ్యతిరేకంగా రాజధాని రైతుల నినాదాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్‌కు మరోసారి రాజధాని రైతుల నిరసన సెగ తగిలింది. ఈ నెల 5వ తేదీన రాజధాని ప్రాంతం అనంతవరానికి వచ్చిన ఆయన్ను రాజధానిపై మహిళా రైతులు ప్రశ్నించగా తాజాగా శనివారం వెలగపూడిలోనూ నిరసన ఎదురైంది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించేందుకు సురేష్ కుమార్ వెలగపూడి రైతు దీక్షా శిబిరం ముందు నుంచి వాహనాలలో వెళుతున్న సమయంలో రైతులు, మహిళలు 'గో బ్యాక్..గో బ్యాక్ రాజధాని ద్రోహులు,వ రాట తప్పారు, మడమ తిప్పారు..' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. సురేష్ కుమార్ దీక్షా శిబిరం దగ్గర ఆగకుండా స్థానిక ఎస్సీ కాలనీకి వెళ్లి ప్రచారంలో పాల్గొన్నారు. కాగా రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని రైతులు చేస్తున్న దీక్షలు శనివారంతో 1180వ రోజుకు చేరాయి. తుళ్లూరు, మందడం,వె వెంకటపాలెం, అనంతవరం, నెక్కల్లు తదితర గ్రామాల్లో రైతులు, మహిళల దీక్షలు సాగాయి. అమరావతి వెలుగులో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.